## పోచమ్మ టెంపుల్ నూతన కమిటీ ఎన్నిక

పోచమ్మ టెంపుల్ కమిటీ సభ్యులు

మాదాపూర్, సెప్టెంబర్ 28: ఇజ్జత్ నగర్‌లోని పోచమ్మ టెంపుల్‌కు శనివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా గౌరవ అధ్యక్షులుగా నరసింహ యాదవ్, జంగయ్య యాదవ్, బ్రహ్మయ్య, టి.వి మధుసుదనాచారి, అధ్యక్షులు రవి సాగర్, వైస్ ప్రెసిడెంట్ మల్లయ్య, సెక్రటరీ కె.రామచందర్, జాయింట్ సెక్రటరీ సురేశ్, క్యాషియర్ సంతోష్ బాబు, ఆర్గనైసింగ్ సెక్రటరీ గణేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతిరావులతోపాటు 36 కమిటీ సభ్యులను నియమించారు.

## కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి..

**రిటైర్డ్ ఇంజినీర్, సాంకేతిక సలహాదారు నాగినేని కన్నయ్య**

బాలానగర్, సెప్టెంబర్ 28 : విద్యార్థి ధశలో ఎంత కష్టపడి చదివితే అంత ఉన్నత స్థాయికి ఎదగలరని రిటైర్డ్ ఇంజినీర్, సాంకేతిక సలహాదారు నాగినేని కన్నయ్య నాయుడు అన్నారు. శనివారం జేఎన్‌టీయూ గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్‌లో డైరక్టరేట్ ఆఫ్ యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ ది అచీవర్ అనే కార్యక్రమానికి డైరక్టర్ ఏ రజినీ, డిప్యూటీ డైరక్టర్ జె సురేశ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఇంజినీర్, సాంకేతిక సలహాదారు నాగినేని కన్నయ్య నాయుడు హాజరై మాట్లాడారు. తుంగభద్ర డ్యామ్ గేటును స్టాప్‌లాక్ టెక్నిక్‌ను ఉపయోగించి ఎలా ఫిక్స్ చేశారన్న వివరాలను విద్యార్థులకు వివరించారు. సోమశిల, సింగూరు, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో వారి అనుభవాలను వివరించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ జీవీ నర్సింహరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కామాక్షప్రసాద్ పాల్గొన్నారు.

# బాచుపల్లి ఫ్లైఓవర్ పనులు త్వరలో పూర్తి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు

దుండిగల్, సెప్టెంబర్ 28 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి చౌరస్తా వద్ద సుమారు రూ.146కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బాచుపల్లి – మియాపూర్ ఫ్లైఓవర్, బాచుపల్లి – మల్లంపేట్ – బౌరంపేట్ రోడ్డు నిర్మాణ పనులతోపాటు సుమారు రూ.135 కోట్లతో నిర్మిస్తున్న మియాపూర్ – బాచుపల్లి – గండిమైసమ్మ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాచుపల్లి ఫ్లైఓవర్ బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు, బాచుపల్లి మల్లంపేట్ బౌరంపేట్ రోడ్డు నిర్మాణ పనులు, మియాపూర్ – బాచుపల్లి గండిమైసమ్మ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తయితే మియాపూర్–గండి మైసమ్మ రహదారిలో వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరడంతోపాటు పరిసర ప్రాంతమంతా వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, హెచ్ఎండీఏ ఎస్.ఈ.హుస్సేన్, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ డి.సౌజన్య, ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ డీఈఈ శ్రీదేవి, ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, వాటర్ వర్క్స్ జీఎం సుబ్బారాయుడు, వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష..** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం సాధారణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కొలన్ నీలగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ సౌజన్యతో పాటు కార్పొరేటర్లు, ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ 33 డివిజన్ల పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికి నిధులు మంజూరు, కేటాయింపులు, పెండిగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎన్

పేట్ బషీరాబాద్ క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖాధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

ఎంసీ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యలపై సమీక్ష

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28:కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలపై నెలకొన్న పలు సమస్యలతో పాటు అభివృద్ధి పనులపై శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్, బాచుపల్లి, దుండిగల్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య పనులు, తాగునీటి సదుపాయం, వాచ్‌మన్‌రూం వంటి వసతులపై చర్చించి నివేదిక అందజేయాలని ఎంఈఓలను ఆదేశించారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు జెమిని, కృష్ణ, రామకృష్ణలతో పాటు రిసోర్స్‌పర్సన్‌లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బతుకమ్మకుంట పరిశీలన

పరిశీలిస్తున్న కార్పొరేటర్ జగన్, మున్సిపల్ అధికారులు

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 28: దసరా, బతుకమ్మ పండుగ నేపథ్యంలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్టు మున్సిపల్ అధికారులు తెలిపారు. జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప సమీపంలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న బతుకమ్మ కుంట పనులను శనివారం పరిశీలించారు. నీటి నిల్వ, నాణ్యత వివరాలు తెలుసుకున్నారు. మరో రెండురోజుల్లో అందుబాటులోకి వస్తుందని కార్పొరేటర్ జగన్ తెలిపారు. కార్యక్రమంలో ఈఈ క్రిష్టప్ప, డీఈ రూపాదేవి, ఏఈ తిరుపతి, గుత్తేదారు గిరిబాబు, స్థానిక నేతలు పాల్గొన్నారు. అలాగే సోమయ్యనగర్‌లోని బతుకమ్మ కుంటను కార్పొరేటర్ పరిశీలించి సిబ్బందితో పూడిక తీయించారు. డివిజన్‌లోని పండుగ కోసం అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు సిద్ధం చేయిస్తామన్నారు. కాలనీవాసులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ పరిధిలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల విద్యార్థినులు సంప్రదాయ వస్త్రాలు ధరించి తీరొక్క పువ్వులతో అందంగా బతుకమ్మలు పేర్చారు. అంతా కలిసి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఉత్సాహంగా ఆడిపాడి అలరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపాల్ శ్రీధర్‌రావు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. *– అల్లాపూర్, సెప్టెంబర్ 28*

## కైతలాపూర్-హైటెక్‌సిటీ రోడ్డు విస్తరణకు అడ్డు చెప్పొద్దు

కైతలాపూర్ నుంచి హైటెక్‌సిటీ వెళ్లే దారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు**

బాలానగర్, సెప్టెంబర్ 28: కైతలాపూర్ నుంచి హైటెక్‌సిటీ వెళ్లే దారి రోడ్డు విస్తరణ పనులకు ఐడీఎల్ కంపెనీవారు అడ్డు చెప్పకూడదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం కైతలాపూర్ నుంచి హైటెక్‌సిటీ వెళ్లే దారి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మఠంవారు, జీహెచ్ఎంసీ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కైతలాపూర్ నుంచి హైటెక్‌సిటీ వెళ్లే దారిని ప్రజల సౌకర్యార్థం 100 ఫీట్ల రోడ్డు వేయడానికి గత ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. రోడ్డు విస్తరణ కోసం మఠం వారు జీహెచ్ఎంసీకి కావాల్సిన స్థలాన్ని ఇవ్వడానికి అంగీకరించారని తెలిపారు. ఐడీఎల్ కంపెనీ వారు రోడ్డు విస్తరణ పనులకు సహకరించకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. ఐడీఎల్ కంపెనీ వారు ఇప్పటికైనా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్న రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా వాదమే పరమ సత్యం: అక్కినేని అమల

మానవతా వాదమే పరమ సత్యం కావాలని అందుకే అందరు వీగన్ కావాలని ప్రముఖ జంతు ప్రేమికురాలు అక్కినేని అమల అన్నారు. మాదాపూర్‌లోని ఆర్ట్ గ్యాలరీలో శనివారం వీగన్ ఫెస్టివల్ అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అక్కినేని అమల విచ్చేసి ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్‌తో పాటు నిర్వాహకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... మానవతా వాదమే పరమ సత్యమని అన్నారు. రెండు రోజులపాటు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో 45కు పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా.. వీటిని చూసేందుకు నగరంలోని పలువురు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మొదటిరోజు ప్రదర్శనను వీక్షించేందుకు 2వేల మంది వీక్షకులు హాజరైనట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. *– మాదాపూర్, సెప్టెంబర్ 28*

కళాకారుల చేతి నుంచి జాలు వారిన పెయింటింగ్‌లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో లోన్‌లీ ప్లానెట్ 2 పేరిట చిత్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో కళాకారులు పలు పెయింటింగ్‌లను వేసి ప్రదర్శించారు. ఇన్‌స్టాలేషన్ ఆర్ట్ 3, పెయింటింగ్స్ 15, వీడియో ఆర్ట్ 2, స్కల్ప్చర్ 1 చిత్రాలను ప్రదర్శించారు. సందర్శకులు బారులు తీరుతున్నారు. *– మాదాపూర్, సెప్టెంబర్ 28*

## అలరించిన నృత్య ప్రదర్శనలు

కళాకారులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం వారాంతపు సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శ్రీ నృత్య అకాడమీ గురువు ప్రత్యూష శిష్య బృందంచే వినాయక కౌతం, స్వర పల్లవి, జతి స్వరం, మద్దుగారె యశోద, ఇందరికి అభయమ్ము ఇచ్చుచేయు, రామాయణ శబ్దం, గణపతి కీర్తన, శ్రీరామ సరస్వతి, భజమానస వంటి అంశాలతో కూడిన సంకీర్తనలను ప్రత్యూష, స్ఫూర్తి, సహస్ర, సాత్విక, సాన్విక, అక్షిత, హసిని, హిమశ్రీ, సుజితలు ఆలపించి అలరించారు. *– మాదాపూర్, సెప్టెంబర్ 28*

## సకాలంలో పనులను పూర్తి చేయాలి

కేశవనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

మాదాపూర్, సెప్టెంబర్ 28: కాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను సకాలంలో పనులను పూర్తి చేయాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో రూ. 50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం స్థానికులతో పాటు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయాలన్నారు. డివిజన్‌లో ఎటువంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తామన్నారు. గచ్చిబౌలి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు భిక్షపతి, శేఖర్, బాలకృష్ణ, హనుమంతు, గణేష్, గోవింద్, రాజు, నగేష్ తదితరులు ఉన్నారు.

## ఎంఎల్ ఆర్ఐటీలో గైడ్ టు హెల్త్ అండ్ సైబర్ డిఫెన్స్

ఎంఎల్ఆర్ఐటీ చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డితో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశంతోపాటు తదితరులు

దుండిగల్, సెప్టెంబర్ 28: ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గైడ్ టు హెల్త్ అండ్ సైబర్ డిఫెన్స్‌పై సిఎస్ఐ అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ ఉపన్యాసానికి వక్తలుగా జీడిమెట్లకు చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, ఫిట్జీ కోచింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కన్సల్టెంట్ న్యూట్రిషనిస్ట్ కొలిపాక సౌమ్యలు హాజరయ్యారు. ఎంఎల్ఆర్ ఐటీ చెందిన బాలికలు ఈ ఉపన్యాసానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. మన జీవితంలో రోజు రోజుకి ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సైబర్ క్రైమ్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ రాధికదేవి, హెచ్ఓడిఎస్. డా.ఎ.బలరాం, సిఎస్ఈ డిపార్ట్‌మెంట్ డాక్టర్ కె.సాయి ప్రసాద్, డాక్టర ఎన్‌వి. రాజశేఖర్‌రెడ్డి, ఐటి డిపార్ట్‌మెంట్ డాక్టర్ సుభాషిణి, సిఎస్ఐటి డిపార్ట్‌మెంట్ డాక్టర్ ఎం.చిరంజీవిలు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై ప్రతిఒక్కరికి అవగాహన, శిక్షణ అవసరం

మాదాపూర్, సెప్టెంబర్ 28: హృద్రోగ సమస్యలతో అధికంగా మరణాలు సంభవిస్తున్నాయని అపోలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సంగీత రెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో హృదయ సంబంధిత వ్యాధుల నిర్వాహణపై శనివారం సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అపోలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సంగీతరెడ్డి విచ్చేసి అపోలో హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగం హెడ్, డాక్టర్ ఇమ్రాన్ సుభాన్‌తోపాటు నిర్వాహకులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గుండెపోటుతో మరణించే వారి సంఖ్యను తగ్గించమే లక్ష్యమన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో చదువుకునే పిల్లలకు సీపీఆర్‌పై ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. భారత్‌లో కూడా గుండె సమస్యలతో మరణించే వారి సంఖ్య గణనీయంగా ఉందన్నారు. అంబులెన్స్ వచ్చి రోగులను కాపాడుతుందని ఎదురుచూసే కన్నా కుటుంబసభ్యులు, సాధారణ ప్రజలు సీపీఆర్‌పై శిక్షణ పొందినట్లయితే మనమే కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు, యువ వైద్యులు ఉన్నారు.

విద్యార్థులకు సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న అపోలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సంగీత రెడ్డి

## మెరుగైన వసతులు కల్పించి సమస్య పరిష్కరిస్తాం

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న సోఫా కాలనీ వాసులు

మాదాపూర్, సెప్టెంబర్ 28: కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని సోఫా కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీని కోరారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి సోఫా కాలనీవాసులు శనివారం వివేకానందనగర్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో అరెకపూడి గాంధీని కలిసి కాలనీ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోఫా కాలనీ వాసులు కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే గాంధీకి వివరిస్తూ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే గాంధీ త్వరలోనే సోఫా కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకుంటానన్నారు. అనంతరం తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట తాగునీటి సరఫరా సమయం పెంచాలన్నారు. సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, గోపన్‌పల్లి సోఫా కాలనీవాసులు ఉన్నారు.

**ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం..** లింగంపల్లి రైల్వే బ్రిడ్జ్ వద్ద వరద ముంపు సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి రూ.4కోట్లతో జరుగుతున్న నాలా విస్తరణ పనులను, పలు రోడ్లను, డ్రైనేజీ వ్యవస్థను ఎమ్మెల్యే గాంధీ, జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డితోపాటు స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లింగంపల్లి రైల్వే బ్రిడ్జ్ వద్ద వరద ముంపు సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుంచి వరద నీటి కాలువ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ జీకేడీ ప్రసాద్, డీఈ ఆనంద్, డీఈ దుర్గాప్రసాద్, ఏఈ భాస్కర్, సంతోష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి**

మై హోమ్ జ్యువెల్ ప్రతినిధులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ మై హోమ్ జ్యువెల్ ప్లాట్స్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు వినాయకుడి లడ్డూ వేలం పాటలో వచ్చిన రూ.5లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటించారు.కరుణాకర్‌రెడ్డి, ప్రసాద్, మై హోమ్ జ్యువెల్ ప్లాట్స్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు ప్రశాంత్, మురళీధర్‌రావు, మహేశ్ బాబు, రవికుమార్, రాజేందర్, మురుగేషన్, ఏఎన్ రావు, రవి తదితరులు ఉన్నారు.

## ఎన్ఎస్‌కేకే హైస్కూల్ సేవలు అభినందనీయం

వరద బాధితుల పిల్లల కోసం ఎన్ఎస్‌కేకే హైస్కూల్ యాజమాన్యం పుస్తకాలు అందజేయడం అభినందనీయమని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. శనివారం ఫిరోజ్‌గూడలోని ఎన్ఎస్‌కేకే స్కూల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డి సూచనల మేరకు యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ మణిదీప్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ చేతులమీదుగా స్కూల్ యాజమాన్యం పుస్తకాలు అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో తెలంగాణ జిల్లాలోని ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, ఏపీలోని విజయవాడలో సంభవించిన వరద ముంపులో నష్టపోయిన వరద బాధితుల పిల్లల కోసం 5000 పుస్తకాలు, స్టేషనరీని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ శాఖకు అందజేయడం జరిగిందన్నారు. ఎన్ఎస్‌కేకే హైస్కూల్ సెక్రటరీ బాబు ఉన్నున్నీ, ప్రధానోపాధ్యాయురాలు సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. *– బాలానగర్, సెప్టెంబర్ 28*

## దాతల ఔదార్యం..విద్యార్థులకు సాయం

కార్పొరేట్ సంస్థలు సేవాభావంతో ముందుకు రావడం అభినందనీయమని ఉపాధ్యాయులు అన్నారు. జగద్గిరిగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జగద్గిరినగర్ ప్రాథమిక పాఠశాలల్లో సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ టాయిలెట్స్, బాల్కానీగ్రిల్స్, షెడ్ ఏర్పాటు చేయించారు. కంపెనీ డెలివరీ మేనేజర్ హనుమంతరెడ్డి, హెచ్ఎం సుభాష్‌చంద్రబోస్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. సేవాభావంతో చదువుల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సురేశ్ అనవరపు, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. *– జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 28*

## హత్య కేసులో నిందితురాలికి జీవితఖైదు

మాదాపూర్, సెప్టెంబర్ 28: బంగారు ఆభరణాల కొరకు పనిమనిషి ఓ వృద్ధురాలిని అతిదారుణంగా చంపిన ఘటన 2016లో జరిగింది. ఆ కేసును విచారణ చేసి నిందితురాలుని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. దీంతో ఈనెల 28న 6వ అడిషనల్ కోర్ట్ నిందితురాలు వసుంధరకు జీవిత ఖైదుతోపాటు రూ.3వేల జరిమానాను విధించింది. ఈ ఘటన 2016లో చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం..శేరిలింగంపల్లిలో నల్లగండ్లలోని లక్ష్మీవిహార్ కాలనీలో నివాసం ఉంటున్న మన్నెం శ్రీనివాస్(42) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కుటుంబసభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. 2016, సెప్టెంబర్ 9వ తేదీన శ్రీనివాస్ తన భార్యతో కలిసి కొడుకు సుమంత్‌ను పాఠశాలలో వదిలేందుకు వెళ్లారు. వారు పాఠశాలలో వదిలే సమయంలో తన తల్లి ఉమాదేవి(69)ఇంట్లో ఒంటరిగా ఉన్నది. అదేరోజు 2 గంటల సమయంలో పక్కన నివాసం ఉండే రామ్మూర్తి ఆ ఇంట్లో శబ్దాలు విని శ్రీనివాస్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో శ్రీనివాస్ రామ్మూర్తిని ఇంట్లోకి వెళ్లి చూడమని కోరగా తలుపులు మూసి ఉన్నట్లు చెప్పాడు. కాగా శ్రీనివాస్ మధ్యాహ్నం 2:30 గంటలకు ఇంటికి చేరుకొని తలుపు తెరిచే ప్రయత్నం చేశాడు. లోపలి నుంచి గడియ పెట్టి ఉండటంతో తలుపు తెరుచుకోలేదు. వెంటనే కిటికి లోంచి చూడగా పని మనిషి వసుంధర కత్తితో కంగారు పడుతూ కనిపించింది. కింద రక్తపు మడుగులో తన తల్లి పడి ఉన్నట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. శ్రీనివాస్ ఇనుపరాడ్డుతో తలుపులు పగులగొట్టి చూడగా తన తల్లిని ఉమాదేవిని సమీప దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే ఆమె చనిపోయినట్లు నిర్ధారించారు. నిందితురాలు వసుంధర రూ.11లక్షల విలువైన 6 బంగారు గాజులను దొంగిలించింది. దీంతో పోలీసులు నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా.. ఈనెల 28వ తేదీన కోర్టులో నిందితురాలిని హాజరుపర్చగా కోర్టు నిందితురాలికి జీవితఖైదుతో పాటు రూ.3 వేల జరిమానా విధించారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి

అల్లాపూర్ : అల్లాపూర్ డివిజన్ పరిధి గాయత్రినగర్ ప్రధాన కూడలిలో హిందువాహిణి ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

దుండిగల్/జగద్గిరిగుట్ట/అల్లాపూర్, సెప్టెంబర్ 28: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతినగర్‌లోని భగత్‌సింగ్ విగ్రహానికి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాల